మార్పు కోసం ...

# తెలంగాణ మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

విలేకరులు కావలెను

హైదరాబాద్, అమరావతి కేంద్రాలుగా నడుపబడుతున్న

మరో ఉదయం

(అక్రిడేషన్ కలిగి ఉన్న) తెలుగు దినపత్రికకు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ లలోని అన్ని జిల్లాలకు ఇన్చార్జులు, నియోజకవర్గం మండలాలకు విలేకరులు కావలెను

మరిన్ని వివరాలకు సంపాదించండి

సెల్:9154842842

ప్రచురణ : హైదరాబాద్, ఖమ్మం, అమరావతి, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి/ చీఫ్ ఎడిటర్ : జి. శ్రీధర్ /సంపుటి :5 సంచిక 183/ 22 శుక్రవారం, డిసెంబర్ 2023 పేజీలు: 4/వెల రూ5/-

## చీఫ్ ఎలక్షన్ కమిషన్ నియామకం సిఇసి బిల్లుకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ,డిసెంబర్21(మరో ఉదయం ):

అత్యంత వివాదాస్పదమైన సీఈసీ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపింది. భారత ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎలక్షన్ కమిషనర్ల నియామక బిల్లుకు గురువారం లోక్ సభ ఆమోదం తెలిపింది. చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఇతర ఎలక్షన్ కమిషనరల్ నియామకం, సర్వీస్, పదవీకాలం నియంత్రించే బిల్లును ఇప్పటికే రాజ్యసభ ఆమోదించింది. 2023 మార్చిలో ప్రధానమంత్రి, ప్రతిపక్ష నేత, ప్రధాన న్యాయమూర్తితో కూడిన ప్యానెల్ సలహామేరకు ఎన్నికల కమిషనర్లను ఎంపిక చేయాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. అయితే ప్రభుత్వం చట్టాన్ని తీసుకొచ్చేవరకు ఈ తీర్పు మంచిదని కోర్టు అభిప్రాయపడింది. డిసెంబర్ ప్రారంభంలో ప్రతిపక్షాలు వాకౌట్ చేసినప్పటికీ రాజ్యసభ ఈ బిల్లును ఆమోదించింది. భారత ఎన్నికల సంఘంలోని ముగ్గురు కీలక సభ్యుల నియామకానికి సంబంధించిన విధివిధానాలను ఏర్పాటు చేయడం ఈ బిల్లు లక్ష్యం. కొత్త చట్టం ప్రకారం.. సీఈసీ, ఇతర ఈసీలను ఎంపిక చేసే ప్యానెల్ లో ప్రధాన న్యాయమూర్తికి బదులుగా కేంద్ర మంత్రిని నియమించింది.

# బిఆర్ఎస్ తరఫున ఎంఐఎం వకాలత్ తగదు



2 లో

## సిద్దిపేట, గజ్వేల్, చంద్రాయణగుట్టలో పెండింగ్ విద్యుత్ బకాయిలపై సభలో సిఎం కామెంట్స్

## సిఎం రేవంత్ ఢిల్లీ పర్యటన రద్దు

హైదరాబాద్,డిసెంబర్21 (మరో ఉదయం ):

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన రద్దయింది. సీడబ్ల్యూసీ సమావేశాలలో పాల్గొనేందుకు ఆయన ఢిల్లీ వెళ్లాల్సి ఉంది. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో గురువారం ఉదయం ముఖ్యమంత్రి సభకు వచ్చి ఆ తర్వాత మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో ఢిల్లీకి వెళ్తారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. కానీ ఇప్పుడు ఆ పర్యటన రద్దయింది. సీడబ్ల్యూసీ శాశ్వత ఆహ్వానితుడిగా ఉన్న దామోదర రాజనర్సింహ, ప్రత్యేక ఇన్వైటీ వంశీచంద్ రెడ్డి ఈ సమావేశాలకు హాజరు కానున్నారు. ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో మధ్యాహ్నం మూడు గంటలకు జరగనున్న ఈ భేటీలో ఇటీవలి వివిధ రాష్ట్రాలలోని అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, రాబోయే లోక్ సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం తదితర అంశాలపై చర్చించనున్నారని తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ నుంచి రఘువీరారెడ్డి, పల్లంరాజు, కొప్పుల రాజు, సుబ్బరామిరెడ్డి పాల్గొనన్నారు

# ట్యాబ్‌లతో ప్రతి విద్యార్థికి ఎంతో మేలు

- వారికి చదువు అందుబాటులోకి తేవడమే లక్ష్యం
- గతంలో చంద్రబాబు ఇలాంటి పనులు చేయలేదు
- చింతపల్లిలో 8వ తరగతి విద్యార్థులకు పంపిణీ చేసిన జగన్
- చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లపై ఘాటు విమర్శలు



2 లో

## పదవుల కోసం పార్టీలు మారలేదు

- రాష్ట్రసాధన కోసమే పొత్తులు పెట్టుకున్నాం
- ఓడిపోయామనే అక్కసుతలో గజ్వేల్, సిద్దిపేటలపై విమర్శలు
- కరెంట్ బిల్లులు కట్టని వారుంటే వసూలు చేయండి
- అసెంబ్లీలో చర్చ సందర్భంగా హరీష్ సవాల్

హైదరాబాద్,డిసెంబర్21(మరో ఉదయం ):

పదవుల కోసం సీఎం రేవంత్ రెడ్డి పార్టీలు మారిండు తప్ప.. మేం అలాంటి పని చేయలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకున్నాం.. దాంట్లో తప్పేముందని హరీశ్‌రావు ప్రశ్నించారు. శాసనసభలో విద్యుత్ రంగ పరిస్థితిపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. సిద్దిపేట, గజ్వేల్, ఓల్డ్ సిటీ ప్రజలు కరెంట్ బిల్లులు కట్టలేదు. ఇక బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్, టీడీపీ, ఎంఐఎంతో పొత్తు పెట్టుకుందని వ్యాఖ్యానించారు.




మిగతా 2 లో

## దూసుకు వస్తున్న జెఎన్-1వేరియంట్

### అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యశాఖ హెచ్చరిక

### ఆస్పత్రులను సన్నద్ధం చేయాలని ఆదేశాలు

3 లో



## గ్రామ వాలంటీర్లకు ప్రభుత్వం శుభవార్త జనవరి 1నుంచి రూ. 750 వేతనం పెంపు

తిరుమల,డిసెంబర్21(మరో ఉదయం ):

ఏపీలో గ్రామ వాలంటీర్లకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. జనవరి 1 నుంచి వారికి రూ.750 జీతం పెంచుతున్నట్లు మంత్రి కారుమూరి నాగేశ్వరరావు తెలిపారు. ప్రస్తుతం వాలంటీర్లకు నెలకు రూ.5 వేల గౌరవ వేతనం లభిస్తోంది. సీఎం జగన్ పుట్టిన రోజు కానుకగా మంత్రి గురువారం ఈ ప్రకటన చేశారు. గురువారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఆయన ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడారు. 'సీఎం జగన్ పుట్టిన రోజు సందర్భంగా

మిగతా 2 లో


## లోక్‌సభ నిరవధిక వాయిదా

### చివరి రోజూ కొనసాగిన సస్పెన్షన్లు

### పలు కీలక బిల్లులకు సభ ఆమోదం

న్యూఢిల్లీ,డిసెంబర్21(మరో ఉదయం ):

లోక్‌సభ గురువారం నిరవధికంగా వాయిదా పడింది. షెడ్యూల్ కంటే ఒక రోజు ముందుగానే సభ ముగిసింది. పార్లమెంటు శీతాకాల సమావేశాలు ఈ నెల 4న ప్రారంభమైన విషయం తెలిసిందే. గురువారం సభ ప్రెస్ అండ్ పీరియాడికల్స్ రిజిస్ట్రేషన్ బిల్లు, ఎన్నికల కమిషనర్ల నియామకాల బిల్లుకు మూజువాణి ఓటుతో ఆమోదం తెలిపింది. అనంతరం స్పీకర్ ఓం బిర్లా సభను నిరవధికంగా వాయిదా వేశారు. ఈ నెల 13న పార్లమెంటులో భద్రతా వైఫల్యం ఘటన వెలుగు చూసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ప్రతిపక్ష పార్టీలు దీనిపై ఆందోళన చేశాయి. భద్రతా వైఫల్యంపై ప్రధాని నరేంద్ర మోడీతో పాటుగా హోంమంత్రి అమిత్ షా ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ పార్లమెంటు ఉభయ సభల్లో నిరసనలు తెలిపాయి. ఈ క్రమంలో లోక్‌సభతో పాటుగా రాజ్యసభలో కలిపి మొత్తం 143 మంది సభ్యులు సస్పెండ్ అయ్యారు. పార్లమెంటు చరిత్రలోనే ఇంత పెద్ద సంఖ్యలో సభ్యులు సస్పెండ్ కావడం ఇదే మొదటిసారి. కాగా ఈ సారి పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ప్రభుత్వం పలు కీలక బిల్లులను ఆమోదించింది.






## కాశ్మీర్‌లో పెట్రేగిన ఉగ్రవాదులు

- జవాన్ల ట్రక్కులు లక్ష్యంగా కాల్పులు
- కాల్పుల్లో ముగ్గురు జవాన్ల మృతి

న్యూఢిల్లీ,డిసెంబర్21(మరో ఉదయం ):

జమ్మూకశ్మీర్‌లో జవాన్లు వెళ్తున్న ఆర్మీ ట్రక్కులను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ముగ్గురు జవాన్లు మృతి చెందగా, మరో ముగ్గురు జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు. పూంచ్ జిల్లాలోని బూఫ్లియాజ్ ఏరియాలో ఉగ్రవాదులు తలదాచుకున్నారన్న పక్కా సమాచారంతో నిన్న రాత్రి నుంచి బలగాలు ఆపరేషన్ కొనసాగిస్తున్నాయి. ఈ క్రమంలో సావ్నీ ఏరియాలోని రాజౌరీ ధనమండి సూరన్‌కోటే రహదారిపై గురువారం మధ్యాహ్నం 3:45 గంటలకు ఆర్మీ ట్రక్కులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. గతరాత్రి నుంచి బూఫ్లియాజ్ ఏరియాలో ఉగ్రవాదుల కోసం వేట కొనసాగుతోంది. ఈ క్రమంలోనే అక్కడికి రెండు ఆర్మీ ట్రక్కుల్లో బలగాలను తీసుకెళ్తున్నారు. దీంతో ఆర్మీ ట్రక్కులను గమనించిన ఉగ్రవాదులు మెరుపుదాడి చేశారు. ఇక ఇరు వర్గాల మధ్య భీకర కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ కాల్పులతో అదనపు బలగాలను ఆ ప్రాంతానికి పోలీసులు చేర్చారు. పూంచ్ జిల్లాలోని ఆర్మ్‌డ్ పోలీసు యూనిట్‌లోని కంపౌండ్‌లో నిన్న రాత్రి పేలుళ్లు సంభవించాయి. వాహనాల అద్దాలు ధ్వంసం అయ్యాయి. దీంతో అక్కడ ఉగ్రవాదులు ఉన్నారన్న సమాచారం మేరకు ఆపరేషన్ కొనసాగుతోంది.

## అసెంబ్లీలో విద్యుత్ చర్చలో కెటిఆర్ సవాల్

దమ్ముంటే గ్యాస్ ఆధారిత ప్రాజెక్టులు చేపట్టండి

ఇష్టం వచ్చినట్లు మాట్లాడం కాదు....

హైదరాబాద్,డిసెంబర్21 (మరో ఉ



2 లో

## ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు

### ఎపి తదితర ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు సూచనలు

న్యూఢిల్లీ,డిసెంబర్21(మరో ఉదయం ):

దీర్ఘకాలంగా పలు పదవుల్లో ఉన్న అధికారులను బదిలీ చేయాలని ఎపి సహా పలు రాష్ట్రాలకు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. దీంతో ఏపీకి ముందస్తు ఎన్నికలు లేనట్లేనని స్పష్టమవుతోంది. ఈ మేరకు ఏపీకి కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఏపీ అసెంబ్లీ గడువు జూన్ 16తో ముగుస్తుందని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారుల బదిలీలపై కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక ఆదేశాలు ఇచ్చింది. ఏపీతో పాటు 2024లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, ఒడిస్సా రాష్ట్రాలకు ఎన్నికల కమిషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది. మూడేళ్లకు పైగా ఒకే చోట పనిచేసిన అధికారులను వెంటనే బదిలీచేయాలని ఈసీ పేర్కొంది. సొంత జిల్లాల అధికారులను కూడా వేరే జిల్లాలకు బదిలీ చేయాలని స్పష్టం చేసింది. పోలీసు అధికారులతో సహా ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులందరికీ ఈ నిబంధన వర్తిస్తుందని సీఈసీ పేర్కొంది. ముందుగానే ఎన్నికలు రావచ్చని ఇటీవల సిఎం జగన్ వెల్లడించారు. అయితే అలాంటిదేమీ లేదని స్పష్టం అయ్యింది.

THURS - M U_SAT - M U.qxd 22-12-2023 09:37 AM Page 2



మార్పు కోసం ...
మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

## సంపాదకీయం

# కరోనా మళ్లీ డేంజర్ బెల్స్

కరోనా మళ్లీ డేంజర్ బెల్స్ మోగిస్తున్నది. గత 24 గంటల్లో దేశంలో రికార్డు స్థాయిలో 614 కొత్త కరోనా కేసులు నమోదయ్యాయి. ఈ ఏడాది మే 21 తర్వాత ఇంత అధిక స్థాయిలో కరోనా కేసులు నమోదు కావడం ఇదే ప్రథమం. దీంతో దేశంలో క్రియాశీల కేసుల సంఖ్య 2,311కు చేరినట్టు కేంద్ర ఆరోగ్య శాఖ పేర్కొంది. కొవిడ్-19 ఉప రకం జేఎన్.1కు సంబంధించి మూడు రాష్ట్రాల్లో 21 కేసులు నమోదయ్యాయి. గోవాలో 19, మహారాష్ట్ర, కేరళలో ఒక్కొక్క కేసు నమోదయ్యాయి. ఈ ఉప వేరియంట్ వ్యాప్తికి గల కారణాలపై పరిశోధనలు జరుగుతున్నాయి. గత 24 గంటల వ్యవధిలో కరోనా కారణంగా కేరళలో మూడు మరణాలు నమోదయ్యాయి. దేశంలో కొవిడ్ కేసులు పెరుగుతున్న క్రమంలో ప్రజలంతా మళ్లీ అప్రమత్తంగా ఉండాలని కేంద్రం హెచ్చరిస్తోంది. కేంద్రం సూచనలతో రాష్ట్రాలు కూడా అప్రమత్తం అయ్యాయి. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్సూఖ్ మాండవీయ ఇప్పటికే ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. కరోనా పూర్తిగా నాశనం కాలేదని,ఇటీవల కాలంలో కొత్త వేరియంట్ వెలుగు చూస్తున్నందున రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ముఖ్యంగా కేరళ, మహారాష్ట్ర, జార్ఖండ్, కర్ణాటక రాష్ట్రాల్లో పాజిటివిటీ రేటు పెరిగిందని చెప్పారు. కరోనా వ్యాధి సన్నద్ధత, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు తదితర అంశాలను ఆయన వివిధ రాష్ట్రాలతో చర్చించారు. కేసుల పట్ల ఆందోళన చెందా ల్సిన అవసరం లేకపోయినా అప్రమత్తత అవసరమని కేంద్రం తెలిపింది. కేసులపై నిఘా పెంచాలని, అప్ర మత్తంగా ఉండాలని, అవసరమైన మందులను తగిన స్థాయిలో నిల్వ ఉంచాలని, ఆక్సిజన్, కాన్సంట్రేటర్లు, వెంటిలేటర్లు, వ్యాక్సిన్లు సిద్ధంగా ఉంచుకోవాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సూచించారు. పనితీరును పరిశీలించేందుకు కేంద్ర, రాష్ట్ర స్థాయిలో ప్రతి మూడు నెలలకోసారి ఆసుపత్రులలో సన్నద్ధత పై మాక్‌డ్రిల్ నిర్వహించాలని ఆదేశించారు. అలాగే టెస్టుల సంఖ్యను పెంచాలని, తాజా కేసులు, టెస్టులు, పాజిటివిటీకి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు కేంద్రంతో పంచుకోవాలని కేంద్ర మంత్రి మాండవీయ కోరారు. నిజానికి గతేడాది చైనాలో జీరో కొవిడ్‌పాలసీ ఎత్తేశాక వైరస్ కేసులు రోజురోజుకూ పెరిగాయి. మరణాలూ పెద్ద సంఖ్యలోనే నమోదవుతున్నా.. ప్రభుత్వం అధికారికంగా వెల్లడించడంలేదు. మరణాలను పట్టించుకోవడం లేదు. అలాగే మరణాలను ప్రపంచానికి తెలియనివ్వ లేదు. చైనా సహా పలు దేశాల్లో కొవిడ్ ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో ఆనాటినుంచే భారత్ అప్రమత్తమైంది. మరోవైపు కరోనా పూర్తిగా అంతం కాలేదని కొత్త వేరియంట్‌లు వస్తున్నాయని గతంలోనే ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిక చేసింది. అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ఆరోగ్యసంస్థ కూడా హెచ్చరించింది. కరోనాతో జాగ్రత్తగా ఉండాల్సిందేనని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియచేసింది. రాబోయే రోజుల్లో కరోనా వ్యాప్తి ప్రమాదకరంగా పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తూ వచ్చారు. చైనా కేంద్రంగా కరోనా కేసులు పెరుగుతున్నందున ప్రపంచానికీ ముప్పు తప్పదని నిపుణులు ఆందోళన వ్యక్తం చేసారు. ఇప్పుడు అదే నిజం అయ్యింది. కొత్తగా కేసులు వెలుగు చూస్తున్నాయి. మరోవైపు తెలంగాణలో కరోనా మళ్లీ కలకలం రేపుతోంది. ఇప్పటివరకూ 14 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. బుధవారం ఒక్కరోజే 6 కొత్త కేసులు వెలుగుచూశాయి. కరోనా కొత్త సబ్ వేరియంట్ జేఎన్ 1కేసులు తెలంగాణలోనే కాకుండా దేశవ్యాప్తంగా వేగంగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్రాలకు అలర్ట్ జారీ చేసింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మాస్క్ ధరించాలని అధికారులు సూచిస్తున్నారు. తెలంగాణలో ప్రస్తుతం 14 మంది కొవిడ్ బారిన పడి ఐసోలేషన్ లో ఉన్నారు. కాగా, కొత్తగా నమోదైన కేసులన్నీ కూడా హైదరాబాద్‌లోనే నమోదయ్యాయి. దీంతో వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, మాస్కులు ధరించాలని సూచిస్తున్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు, సిబ్బందితో మంత్రి దామోదర రాజనర్సింహ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. జిల్లా దవాఖానలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, బస్తీ దవాఖానలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కొవిడ్ చికిత్స పరికరాలు, ఔషధాలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైనా కొరత ఉంటే సమకూర్చుకోవాలని నిర్దేశించారు. మాక్ డ్రిల్ వెంటనే పూర్తి చేయాలని, దవాఖానల సన్నద్ధతకు సంబంధించిన వివరాలను కేంద్రానికి పంపాలని చెప్పారు. ఇన్ ఫ్లూయెంజా మాదిరిగా శ్వాసకోశ వ్యాధులతో బాధ పడుతున్న వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దవాఖానలు, జిల్లా స్థాయిలో విభాగాధిపతులు జీనోమ్ సీక్వెన్సింగ్ కోసం విధిగా నమూనా లను ఉప్పల్ లోని సెంటర్ ఫర్ డీఎన్ఏ ఫింగర్ ప్రింట్స్ అండ్ డయాగ్నోస్టిక్స్‌కు పంపాలని వెల్లడించారు. రాష్ట్రంలో కరోనా పరిస్థితులపై శనివారం ఆయన మరోసారి అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. ఇప్పటివరకూ మరణాలు నమోదు కాలేదని, ఒకరు కోలుకొని డిశ్చార్జ్ అయినట్లు అధికారులు తెలిపారు. దేశంలోని కరోనా కొత్త వేరియంట్ జేఎన్ 1 కేసులు ఇప్పటివరకూ 21 వెలుగు చూసినట్లు నీతి ఆయోగ్ సభ్యుడు వీకే పాల్ వెల్లడించారు. ఒక్క గోవాలోనే 14 మంది దీని బారిన పడినట్లు చెప్పారు. మహారాష్ట్ర, కేరళలోనూ కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు. కేసులు పెరుగుతుండడంపై కేంద్రం అప్రమత్త మైంది. కొత్త వేరియంట్ ను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని, వైరస్ నియంత్రణకు కేంద్రం, రాష్ట్రాల మధ్య సమన్వయం సజావుగా సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఆస్పత్రుల్లో 3 నెలలకోసారి మాక్ డ్రిల్ నిర్వహించాలని సూచించారు. కొవిడ్ పూర్తిగా ముగిసిపోలేదని, వైరస్ కట్టడికి కేంద్రం పూర్తిగా రాష్ట్రాలకు సహకరిస్తుందని స్పష్టం చేశారు. ఈ క్రమంలో ప్రజలు మరోమారు మాస్కులు దరించి నిత్యం అలవాటుగా మార్చుకోవాలి. ముందు జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. లేకుండా స్పీడ్‌గా వ్యాప్తి చెందితే అడ్డుకోవడం కూడా కష్టం కాగలదని గుర్తించాలి. అయితే కరోనా కొత్త వేరియంట్ జేఎన్ 1 అంత ప్రమాదకారి కాదని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. అయితే, శరవేగంగా వ్యాపించే అవకాశం ఉండడంతో అప్రమత్తంగా ఉండాలని, వారాంతాలు, సెలవులు కావడంతో ప్రయాణాలు తగ్గించుకోవాలని సూచిస్తున్నారు. బయటకు వెళ్లేటప్పుడు, జన సమూహం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో కచ్చితంగా మాస్కులు ధరించాలని ఖచ్చితంగా చెబుతున్నారు.

మొదటిపేజీ తరువాయి

# వకాలత్ తగదు

హైదరాబాద్,డిసెంబర్21 (మరో ఉదయం ):

బీఆర్ఎస్ తరఫున ఎంఐఎం నేతలు ఎందుకు వకాలత్ తీసుకుం టున్నారని... వారు ఎవరి తరఫున ఉండాలో నిర్ణయించుకోవాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం నాడు అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ...'శ్రీశైలం విద్యుత్ ప్లాంట్‌లో ప్రమాదంపై ముందే సమాచారం అధికారులు ఇచ్చినా ప్రభుత్వం పట్టించుకోలేదు. శ్రీశైలం విద్యుత్ ఎ÷-లాంట్ ప్రమాదంలో 9మంది మృతి చెందారు.ఈ ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన ఫాతిమా మృతి చెందితే గత ప్రభుత్వ ముఖ్యమంత్రి, విద్యుత్ మంత్రి, మజ్లిస్ నేతలు వెళ్లలేదు. ఫాతిమా కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ కలిసింది. దేశానికి మైనార్టీ నేతను రాష్ట్రపతి చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ. మైనార్టీలకు 4శాతం రిజర్వేషన్లు కల్పించింది కాంగ్రెస్ మాత్రమే. 12 శాతం రిజర్వేషన్లను కల్పిస్తానని బీజేపీ మైనార్టీలను మోసం చేసింది. మైనార్టీలకు న్యాయం చేసే వాళ్లతో ఉంటారా? లేదా మోసం చేసే వాళ్లతో మజ్లిస్ నేతలు ఉంటారో.. తేల్చుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్.. అజారుద్దీన్ కు ఎమ్మెల్యే టికెట్ ఇస్తే.. అక్బరుద్దీన్ ఓడించే ప్రయత్నం చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం అసెంబ్లీలో విద్యుత్ పై వాడీవేడీ చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో ఎంఐఎం ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఓవైసి చేసిన వ్యాఖ్యలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. అక్బరుద్దీన్ సహచర ఎమ్మెల్యేలను గౌరవించాలి. అధికారంలోకి రాగానే అక్బరుద్దీన్ ను ప్రొటెం స్పీకర్ ను చేశాం. ముస్లింల అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది. అక్బరుద్దీన్ కేవలం ఎంఐఎం అధినేత మాత్రమే. అక్బరుద్దీన్ ను మేం ముస్లిం ప్రతినిధిగా చూడట్లేదు. చాంద్రాయణగుట్టలో హిదువులు కూడా అక్బరుద్దీన్ కు ఓటు వేశారు. మాకు ఓల్డ్ సిటీ, న్యూ సిటీ అనే తేడా లేదు. విద్యుత్ బిల్లులు ఎగవేతలో సిద్దిపేట మొదటిస్థానంలో ఉంది. గజ్వేల్ రెండో స్థానం, హైదరాబాద్ సౌత్ మూడో స్థానంలో ఉన్నాయి. సిద్ధిపేట, గజ్వేల్, హైదరాబాద్ సౌత్ నుంచి ఎన్నికైన వారే గత తొమ్మిదేళ్లలో తెలంగాణను పాలించారు. బిఆర్ఎస్, ఎంఐఎం వేరు కాదు.. ఇద్దరూ కలిసే రాష్ట్రాన్ని పాలించారని అన్నారు. అంతకుముందు అక్బరుద్దీన్ మాట్లాడుతూ..తలసరి విద్యుత్ వినియోగంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్ రాష్ట్రంగా నిలిచిందని ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు. 24 గంటల నిరంతర విద్యుత్ అందించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో విద్యుత్ రంగ పరిస్థితిపై సభలో నిర్వహించిన స్వల్పకాలిక చర్చ సందర్భంగా అక్బరుద్దీన్ మాట్లాడారు.అన్ని రంగాలకు 24 గంటల నిరంతర విద్యుత్ అందించిన రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ.. దేశ సగటు కంటే ఎక్కువగా ఉందన్నారు. పాతబస్తీలో గత ప్రభుత్వ హయాంలో రూ. 25 వేల కోట్ల అభివఅద్ధి జరిగింది. ప్రజాప్రతినిధిగా సమస్యలను ప్రస్తావించడం తన బాధ్యత అని స్పష్టం చేశారు. సమస్యలను పరిష్కరిస్తారో.. లేదో ప్రభుత్వ ఇష్టం అని ఒవైసీ పేర్కొన్నారు.2014తో పోలిస్తే తెలంగాణలో విద్యుత్ ఉత్పత్తి భారీగా పెరిగింది. రాష్ట్రంలో విద్యుత్ లైన్లు, సబ్ స్టేషన్లను పెద్ద సంఖ్యలో పెంచారు. చాలాకాలం వరకు గృహ వినియోగ దారులకు కరెంట్ ఛార్జీలు పెంచలేదు. వ్యవసాయానికి విద్యుత్ సరఫరా భారీగా పెరిగింది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జెన్‌కో ఆస్తులు రూ. 12 వేల 783 కోట్ల నుంచి రూ. 40 వేల 454 కోట్లకు పెరిగాయి. ప్రతి ఇంటికి 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. దాని గురించి ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన లేదు. గృహజ్యోతి భారాన్ని ఇతర వినియోగదారులపై వేయొద్దు. ప్రభుత్వ శాఖల విద్యుత్ బిల్లులు నేరుగా డిస్కంలకు చెల్లించాలి అని అక్బరుద్దీన్ ఒవైసీ డిమాండ్ చేశారు.

# ట్యాబ్‌లతో ప్రతి విద్యార్థికి ఎంతో మేలు

మొదటిపేజీ తరువాయి





చింతపల్లి,డిసెంబర్21(మరో ఉదయం ):

ట్యాబుల పంపిణీతో ప్రతి విద్యార్థికి రూ. 33 వేల లబ్ధి కలుగుతుందని ఏపీ సీఎం జగన్ అన్నారు. ఓ మంచి పనిని చేపట్టామని అన్నారు. గతంలో చంద్రబాబు ఇలాంటి మంచి పనులు ఎందుకు చేయడం లేదన్నారు. విజయనగరం జిల్లా చింతపల్లిలో తన పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేసే కార్యక్రమాన్నిజగన్ ప్రారంభించారు. నాడు- నేడుతో స్కూళ్ల రూపురేఖలను మార్చామన్నారు. 10 రోజుల పాటు విద్యార్థులకు ట్యాబుల పంపిణీ కొనసాగుతుందని ప్రకటించారు. పేదరికం సంకెళ్లు తెంచేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని.. విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చూట్టామని సీఎం జగన్ తెలిపారు. విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తూంటే.. వద్దంటున్నారని విపక్షాలపై మండిపడ్డారు. పేద విద్యార్థులపై విషం కక్కొద్దని చెబుతున్నానన్నారు. పేద పిల్లలకు మంచి చేస్తుంటే ఏడుస్తున్నారని ఆరోపించారు. గన్ దుబారాగా ఖర్చు పెడుతున్నారని అంటున్నారు.. ఖర్చు పెడుతున్న ప్రతి రూపాయి భవిష్యత్ కోసమేనన్నారు. మంచి చేస్తున్న నాపై ఎలాంటి బురద వేస్తున్నారో చూస్తున్నాం.. చంద్రబాబు, దత్తపుత్రుడు దిగజారి మాట్లాడుతున్నారని ఆరోపించారు. విద్యార్థులకు ట్యాబులు ఇస్తే చెడిపోతున్నారట.. ఏవేవో వీడియోలు చూస్తున్నారట, గేమ్స్ ఆడుతున్నారట.. నాపై పని గట్టుకుని విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. పిల్లలకు ఇవ్వగలిగిన ఆస్తి ఏదైనా ఉందంటే అది చదువే.. మన పిల్లలు దేశంలోనే అత్యుత్తమంగా ఉండాలి.. గత పాలనలో స్కూళ్లు ఎలా ఎన్నాయి.. ఇప్పుడెలా ఉన్నాయి.. అని ప్రశ్నించారు. తొలిసారిగా ప్రైవేట్ స్కూల్స్ తో ప్రభుత్వ స్కూల్స్ తో పోటీ పడే పరిస్థితి వచ్చిందన్నారు. తనపై విమర్శలు చేస్తున్న విపక్షాలపై మండిపడ్డారు. గత ప్రభుత్వం కన్నా అప్పులు తక్కువే చేశానని.. కానీ పది లక్షల కోట్లు అప్పులు చేసినట్లుగా ప్రచారం చేస్తున్నారని.. టీడీపీ నేతలతో పాటు మీడియాపైనా విమర్శలు గుప్పించారు. రెండున్నర లక్షల కోట్లు అక్క, చె÷-లలెమ్మల ఖాతాలో వేశానని చెప్పుకొచ్చారు. ఇవన్నీగత ప్రభుత్వం ఎందుకు చేయలేదన్నారు. తన మేనిఫెస్టోలో 99.5 శాతం పథకాలు అమలు చేశానని ప్రకటించారు. టీడీపీ నేతలు బోలెడన్ని హామీ?లు ఇస్తారని.. ఐలు చేయరన్నారు. జాబు రావాలంటే బాబు రావాలని అన్నారు.. నిరుద్యోగ భృతి అంటూ నిరుద్యోగులను చంద్రబాబు మోసం చేశారు.. ఇసుక నుంచి మద్యం వరకు అన్నీ స్కాములే.. రాబోయే రోజుల్లో ఇంకా బురద చల్లుతారు.. మంచి చేసే నాపై ఎలాంటి బురద చల్లుతున్నారో చూస్తున్నాం.. రాబోయే రోజుల్లో ఇంకా బురద చల్లుతారని వాటిని నమ్మవద్దని కోరారు. సీఎం జగన్ తన ప్రసంగంలో ప్రతి పదానికి ముందు మీ బిడ్డ మీ బిడ్డ అని ప్రసంగిస్తున్నారు. పిల్లల ట్యాబ్‌ల పంపిణీ కార్యాక్రమం కావడంతో స్కూళ్ల నుంచి విద్యార్థుల్ని తీసుకు వచ్చారు. వారి ఎదురుగా మీ బిడ్డ మీ బిడ్డ అని రాజకీయ ప్రసంగాలు చేయడంపై విపక్ష పార్టీలు విమర్శలు చేస్తున్నాయని

# గ్రామ వాలంటీర్లకు ప్రభుత్వం శుభవార్త

## జనవరి 1నుంచి రూ. 750 వేతనం పెంపు

మొదటిపేజీ తరువాయి

వాలంటీర్ల వేతనం అదనంగా రూ.750 ఇవ్వబోతున్నాం. జనవరి 1 నుంచే పెంచిన వేతనాన్ని వారు అందుకుంటారు. ప్రజలకు రేషన్ పకడ్బందీగా ఇప్పిస్తున్నందుకు ఈ నిర్ణయం తీసుకున్నాం. భవిష్యత్తులో వాలంటీర్లు మరింత మంచి చేసే అవకాశాన్ని సీఎం జగన్ కల్పిస్తారని మంత్రి తెలిపారు. టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ రాష్ట్ర అభివృద్ధికి అడ్డు పడుతున్నారని మండిపడ్డారు. ఎవరెన్ని కుట్రలు చేసినా మళ్లీ సీఎంగా జగన్ అధికారం చేపడతారని ధీమా వ్యక్తం చేశారు.మరోవైపు, సీఎం జగన్ పుట్టిన రోజు సందర్భంగా ఆయనకు పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు విషెష్ చెప్పారు. పీఎం మోదీ, టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కల్యాణ్ సీఎంకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి, మంత్రి రోజా ఇతర నేతలు విషెష్ చెప్పారు. అటు, వైసీపీ నేతలు, శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు సీఎం పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలువురు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆయన ఆయురా రోగ్యాలతో పాలన సాగించాలని ఆకాంక్షించారు. సుదీర్ఘ పాదయాత్ర చేపట్టి అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్ మరో 3 దశాబ్దాల పాటు సీఎంగా ఉండాలని ప్రజా ప్రతినిధులు కోరుకున్నారు. పలు చోట్ల కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అటు, సీఎం జగన్ తన పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులకు ట్యాబుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అల్లూరి జిల్లా చింతపల్లిలో విద్యార్థులకు ట్యాబ్స్ అందజేశారు. నాడు- నేడుతో స్కూళ్ల రూపురేఖలను మార్చామన్నారు. 10 రోజుల పాటు విద్యార్థులకు ట్యాబుల పంపిణీ కొనసాగుతుందని ప్రకటించారు. పేదరికం సంకెళ్లు తెంచేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని.. విద్యారంగం లో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చూట్టామని సీఎం జగన్ తెలిపారు. విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తూంటే.. వద్దంటున్నారని విపక్షాలపై మండిపడ్డారు. పేద విద్యార్థులపై విషం కక్కొద్దని చెబుతున్నానన్నారు. పేద పిల్లలకు మంచి చేస్తుంటే ఏడుస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఖర్చు పెడుతున్న ప్రతీ రూపాయి సంక్షేమం కోసమేనని సీఎం జగన్ చెప్పారు. మంచి చేస్తున్న తనపై ఎందరో బురద చల్లుతున్నారని, దుబారా ఖర్చు చేస్తున్నట్లు ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయని మండిపడ్డారు. చంద్రబాబు, దత్తపుత్రుడు పవన్ దిగజారి మాట్లాడుతున్నారని విమర్శించారు. 'విద్యార్థులకు ట్యాబులు ఇస్తే చెడిపోతున్నారట.. ఏవేవో వీడియోలు చూస్తున్నారట, గేమ్స్ ఆడుతున్నారట.. నాపై పని గట్టుకుని విమర్శలు చేస్తున్నారు. పిల్లలకు మనం ఇచ్చే ఆస్తి చదువే. మన పిల్లలు దేశంలోనే ఉత్తమంగా ఉండాలి. అప్పుడు, ఇప్పుడు ప్రభుత్వ స్కూళ్లు ఎలా ఉన్నాయో గమనించండని పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# అసెంబ్లీలో విద్యుత్ చర్చలో కేటీఆర్ సవాల్

హైదరాబాద్,డిసెంబర్21(మరో ఉదయం ):

దేశంలో గ్యాస్ ఆధారిత విద్యుత్ కేంద్రం సఫలమైందా..చెప్పాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెటిఆర్ డిమాండ్ చేశారు. ఎక్కడా విజయవంతం అయిన దాఖలాలు లేవని అసెంబ్లీలో విద్యుత్ స్వల్పకాలిక చర్చ సందర్భంగా అన్నారు. నేదునూరులో గ్యాస్ అలాకేషన్ అయిందా..? ఆనాడు యూపీఏలో జైపాల్ రెడ్డి పెట్రోలియం శాఖ మంత్రిగా ఉండి, గ్యాస్ అలాకేషన్ చేయలేదు. గ్యాస్ అలోకేషన్ చేయలేదు కాబట్టి ఆ రెండు ప్రాజెక్టులు టేకాఫ్ కాలేదు. మీ ప్రభుత్వంలో ఇప్పుడు టేకాఫ్ చేయండని డిమాండ్ చేశారు. నేదునూరు, శంకర్‌పల్లిలో ఇప్పుడు ఆ ప్రాజెక్టులు పెడుతామని ప్రభుత్వం హామీ ఇవ్వాలి. ఇవాళ నోటికొచ్చినట్టు అవమానిస్తున్నారు. అక్కడ అక్బరుద్దీన్ ఒవైసీని, ఇక్కడ మేం మాట్లాడుతుంటే మమ్మల్ని సీఎం అవమానిస్తున్నారు అని కేటీఆర్ మండిపడ్డారు. తెలంగాణలో విద్యుత్ కష్టాలకు కాంగ్రెస్ పార్టీనే కారణం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. నీళ్లు, బొగ్గు లేని రాయలసీమలో, బొగ్గు లేని విజయవాడలో థర్మల్ పవర్ కేంద్రాలు నెలకొల్పుతారు. తెలంగాణలో ఆ రోజు విద్యుత్ కేంద్రాలు కట్టకుండా, రాష్ట్రం ఏర్పడే నాటికి 27 వందల మెగావాట్ల లోటు నష్టాలతో తమకు అప్పజెప్పారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభలో విద్యుత్ రంగ పరిస్థితిపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. 55 ఏండ్ల కాంగ్రెస్ పార్టీ చరిత్ర, నిర్వాకాన్ని వైట్ పేపర్‌లో చాలా గొప్పగా స్పష్టంగా చెప్పింది. మాకు ప్రజలు 11 సార్లు అవకాశం ఇస్తే 2014 నాటికి ఆరు గంటల కరెంట్ మాత్రమే ఇచ్చామని, అంతటి అసమర్థత, చేతకానితనం మాది అని వారే ఒప్పుకున్నారు అని కేటీఆర్ తెలిపారు. కడపలో రాయలసీమ థర్మల్ పవర్ కేంద్రం పెట్టారు. అక్కడ బొగ్గు ఉందా..? నీళ్లు ఉన్నాయా..? విజయవాడలో బొగ్గు ఉందా..? ఇవాళ బాగా మాట్లాడుతున్నారు. తెలంగాణలో ఆ రోజు విద్యుత్ కేంద్రాలు కట్టకుండా, రాష్ట్రం ఏర్పడే నాటికి 27 వందల మెగావాట్ల లోటు నష్టాలతో తమకు అప్పజెప్పారు. మానకొండూరు నియోజకవర్గంలోని నేదునూరు, చేవెళ్ల నియోజకవర్గంలోని శంకర్‌పల్లిలో ఆనాడు యూపీఏ ప్రభుత్వం గ్యాస్ ఆధారిత విద్యుత్ కేంద్రాలు నెలకొల్పుతామని భూసేకరణ చేశారు. టీఆర్ఎస్ పార్టీగా ఆనాడు ఒక్క దగ్గర ధర్నా చేయలేదు. ఒక వ్యక్తికి వ్యతిరేకంగా ధర్నా చేయలేదు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న గ్యాస్ ఆధారిత కేంద్రాలు ఎందుకు పెట్టడం లేదు అని నిరసన వ్యక్తం చేశాం. బొగ్గు లేని విజయవాడలో థర్మల్ పవర్ కేంద్రం ఎందుకు పెడుతారు..బొగ్గు, నీళ్లు లేని రాయలసీమలో ఎందుకు పెడుతారు..? అని నాడు తెలంగాణ ప్రయోజనాల కోసం తెలంగాణ బిడ్డలుగా గట్టిగా కొట్లాడినం. నిరసనలు వ్యక్తం చేశాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# పదవుల కోసం పార్టీలు మారలేదు

మొదటిపేజీ తరువాయి

రేవంత్ చేసిన వ్యాఖ్యలపై హరీశ్‌రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. హరీశ్‌రావు మాట్లాడుతూ.. సీఎం వ్యాఖ్యలపై క్లారిఫికేషన్ ఇచ్చే ప్రయత్నం చేస్తాను. దండం పెడుతా మైక్ కట్ చేయకండి. సిద్ధిపేట, గజ్వేల్, ఓల్ట్ సిటీ ప్రజల మీద సీఎం అక్కసు వెళ్లగక్కే ప్రయత్నం చేశారు. సిద్ధిపేట లో, గజ్వేల్, ఓల్ట్ సిటీలో కాంగ్రెస్ గెలవలేదనే బాధలో రేవంత్ ఉన్నారు. దాంతో బిల్లులు అక్కడ ప్రజలు కట్టలేదన్నారు. ఇది వాస్తవం కాదు. అక్కడ ఏదాన్న ఒక్క లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుదో, ఒక ఇండస్ట్రియలిస్ట్ ఎవరన్న కట్టకపోతే, ఆ బిల్లులు వసూలు చేయండి తప్ప.. నియోజకవర్గ ప్రజలను బద్నాం చేయడం సబబు కాదు అని సీఎం రేవంత్‌కు హరీశ్‌రావు సూచించారు. టీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌తో, టీడీపీతో, ఎంఐఎంతో పొత్తు పెట్టుకుందని రేవంత్ వ్యాఖ్యానించారు. అవును మేం పొత్తు పెట్టుకున్నాం. నిజంగా టీఆర్ఎస్ పార్టీ 2004లో కాంగ్రెస్తో పొత్తు పెట్టుకుని, తెలంగాణ ఇస్తామని కామన్ మినిమమ్ ప్రోగ్రాంలో పెట్టి, రాష్ట్రపతి నోట చెప్పి మీరు మోసం చేశారు కాబట్టే ఆ రోజు టీడీపీతో పొత్తు పెట్టుకున్నాం. మేం టీడీపీతో, కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్నా.. ఎవరితో పొత్తు పెట్టుకున్నా.. ఈ రాష్ట్ర, దేశ రాజకీయ వ్యవస్థను ఒప్పించి, మెప్పించి తెలంగాణ సాధించాం. మా ప్రయత్నం వల్లే తెలంగాణ రాష్ట్రం వచ్చింది. ఇవాళ మేం సక్సెస్ అయ్యాం. రాష్ట్రాన్ని సాధించాలనే వ్యూహంలో భాగంగానే పొత్తులు పెట్టుకున్నాం. ముఖ్యమంత్రి ఆయన వ్యక్తిగతంగా పదవుల కోసం పార్టీలు మారిండు తప్ప.. మేం అలా చేయలేదు. మేం ఇతర రాజకీయ పార్టీలతో తెలంగాణ కోసం మాత్రమే పొత్తు పెట్టుకున్నాం. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేను అవమానపరిచారు సీఎం. విజ్ఞులైన ప్రజలు మా అభ్యర్థి మాగంటి గోపీనాథ్‌ను గెలిపించారు. ఎంఐఎం పోటీలో ఉండటంలో వల్లే ఆయన గెలిచారని సీఎం మాట్లాడటం సరికాదు. జూబ్లీహిల్స్ ప్రజలను అవమానపరిచే విధంగా సీఎం మాట్లాడటం సరికాదన్నారు. గజ్వేల్, సిద్దిపేట, ఓల్డ్ సిటీలో ఉన్న ప్రజలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన అక్కసు వెళ్లగక్కారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. గజ్వేల్, సిద్దిపేట, ఓల్డ్ సిటీ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ గెలవలేదని సీఎం రేవంత్ ఈ తరహా వ్యాఖ్యలు చేశారని చెప్పారు. బిల్లులు కట్టని వారిని నుంచి డబ్బులు వసూలు చేయాలని, నియోజకవర్గం మొత్తం ప్రజలను నిందించడం సరికాదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇస్తారనే కాంగ్రెస్ తో, తెలుగుదేశం పార్టీలతో పొత్తులు పెట్టుకున్నామని చెప్పారు. కాంగ్రెస్ మోసం చేస్తే.. ఆ తర్వాత ఎలక్షన్స్ లో తెలుగుదేశం పార్టీతో పొత్తు పెట్టుకున్నామన్నారు.

మొదటిపేజీ తరువాయి


# దూసుకు వస్తున్న జెఎన్-1వేరియంట్

## అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యశాఖ హెచ్చరిక

## ఆస్పత్రులను సన్నద్ధం చేయాలని ఆదేశాలు

హైదరాబాద్,డిసెంబర్ 21 (మరో ఉదయం ):

దేశంలో కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్రం హెచ్చరికలు జారీచేసింది. తగు చర్యలు తీసుకోవాలని కోరింది. రాష్ట్రాలకు సాయం చేచేందుకు కేంద్రం సంసిద్ధంగా ఉందని తెలిపింది. రాష్ట్రంలో కొవిడ్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. మంగళవారం నాలుగు కేసులు నమోదుకాగా, బుధవారం కొత్తగా ఆరు కరోనా కేసులు వెలుగు చూశాయి. ఇవన్నీ హైదరాబాద్‌లోనే నమోదయ్యాయి. ఈ నెల 14 నుంచి ఇప్పటివరకు రాష్ట్రంలో 14 కేసులు వెలుగు చూశాయి. ఇందులో 13 కేసులు హైదరాబాద్‌లో రాగా, ఒకటి కరీనంగర్‌లో నమోదైంది. వారందరూ ఇండ్లలోనే చికిత్స పొందుతున్నారు. ఇప్ప టివరకు మరణాలు నమోదు కాలేదని, ఒకరు కోలుకొని డిశ్చార్జి అయ్యారు. జేఎన్-1 వేరియంట్‌తో కొవిడ్ ముప్పు ముంచుకొస్తున్న నేపథ్యంలో.. వైద్యశాఖకు సవాల్‌గా మారనున్నది. వైద్యారోగ్య శాఖలో మంత్రి మొదలు కీలక పదవులన్నింటిలో కొత్తవారే కొలువుదీరారు. ప్రభుత్వం కొత్తగా ఏర్పడగా, మంత్రి దామోదర రాజనర్సింహ ఇటీవలే బాధ్యతలు స్వీకరించారు. గతంలో కొవిడ్ సమయంలో పనిచేసిన అధికారులెవరూ ఇప్పుడు అందుబాటులో లేరు.ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. కరోనా వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో వైద్యారోగ్య శాఖ సిబ్బందికి మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు. వరుసగా ఆయన వైద్యాశాఖాధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహిస్తున్నారు. తాజా పరిస్థితిఉలపై ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. జిల్లా దవాఖానలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, బస్తీ దవాఖానలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కొవిడ్ పరీక్షలు, చికిత్స పరికరాలు, ఔషధాలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎకడైనా కొరత ఉంటే టీఎస్ఎంఎస్ఐడీసీ నుంచి సమకూర్చుకోవాలని చెప్పారు. మాక్ డ్రిల్‌ను వెంటనే పూర్తిచేయాలని, దవాఖానల



సన్నద్ధతకు సంబంధించిన వివరాలను కేంద్రానికి పంపాలని ఆదేశించారు. ఇన్‌ఫ్లుయెంజా మాదిరిగా శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్నవారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దవాఖానలు, జిల్లా స్థాయిలో విభాగాధిపతులు జీనోమ్ సీక్వెన్సింగ్ కోసం విధిగా నమూనాలను ఉప్పల్‌లోని సెంటర్ ఫర్ డీఎన్‌ఏ ఫింగర్ ప్రింట్స్ అండ్ డయాగ్నోస్టిక్స్(సీడీఎఫ్‌డీ)కు పంపాలని తెలిపారు. శనివారం మరోసారి సమీక్ష నిర్వహిస్తానని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో ప్రస్తుతం తొమ్మిది యాక్టివ్ కేసులు ఉన్నట్టు మంత్రి దామోదర రాజనర్సింహకు అధికారులు తెలిపారు. బాధితుల్లో ఎవరికీ తీవ్రమైన లక్షణాలు లేవని, వారంతా ఇంట్లోనే ఐసోలేషన్‌లో కోలుకొంటున్నారని చెప్పారు. బుధవారం 319 కొవిడ్ పరీక్షలు నిర్వహించగా, ఐదుగురికి పాజిటివ్‌గా తేలిందని చెప్పారు. అంతకుముందు.. కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి మన్‌సుఖ్ మండవీయ అధ్యక్షతన జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు. రాష్ట్రంలో కరోనా కొత్త వెరియంట్ జేఎన్-1 మహమ్మారి కట్టడికి ముందస్తు చర్యలు తీసుకొంటున్నామని చెప్పారు.

# కేరళలో పెరుగుతున్న కోవిడ్ కేసులు

## ఒక్క కేరళలోనే 300 కేసులు వెలుగులోకి

## ఇప్పటికే ముగ్గురు వ్యక్తులు దుర్మరణం

తిరువనంతపురం,డిసెంబర్21(మరో ఉదయం ):

దేశవ్యాప్తంగా కరోనా యాక్టివ్ కేసుల సంఖ్య పెరుగుతోంది. కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం...గత 24 గంటల్లో 358 కరోనా కేసులు నమోదయ్యాయి. ఇందులో ఒక్క కేరళలోనే 300 కేసులు వెలుగులోకి వచ్చాయి. ఇప్పటికే కేరళలో కరోనా సోకి ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 2669గా ఉంది. కొవిడ్ వ్యాప్తి చెందినప్పటి నుంచి ఇప్పటి వరకూ కేరళలో చనిపోయిన వారి సంఖ్య 72,059కి చేరుకుంది. గత 24 గంటల్లో 211 మంది కొవిడ్ నుంచి కోలుకున్నారు. కొత్త కొవిడ్ వేరియంట్ కారణంగా ఉన్నట్టుండి కేసుల సంఖ్య పెరుగుతోంది. ఈ వేరియంట్ చాలా వేగంగా వ్యాప్తి చెందుతోంది. ముఖ్యంగా కేరళలో ఈ ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ ఇప్పటికే అప్రమత్తమైంది. కొవిడ్ బాధితులకు చికిత్స అందించేందుకు అన్ని విధాలుగా ఏర్పాట్లు చేస్తోంది. ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు ఆరోగ్యమంత్రి వీణా జార్జ్. ఈ కేసులపై కేంద్ర ఆరోగ్య శాఖ కూడా అప్రమత్తమైంది. రాష్ట్ర ప్రభుత్వాలు అలెర్ట్‌గా ఉండాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపింది. శ్వాస సంబంధిత వ్యాధుల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించింది. వీలైనన్ని ఎక్కువ మొత్తంలో టెస్ట్‌లు చేయాల్సిన అవసరముందని వివరించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ మాజీ సైంటిస్ట్ డాక్టర్ సౌమ్య స్వామినాథన్ ఈ కేసుల పెరుగుదలపై స్పందించారు. కొవిడ్‌ని సాధారణ జలుబులా భావించి తేలిగ్గా తీసుకోవద్దని హెచ్చరించారు. ఈ వ్యాధి కారణంగా దీర్ఘకాలికంగా ప్రతికూల ప్రభావం కనిపించే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. కేరళలోని కొచ్చి హాస్పిటల్స్‌లో నమోదవుతున్న న్యుమోనియా కేసుల్లో 30? మేర కొవిడ్ పాజిటివ్‌గా ఉంటున్నాయని, ఇదే పరిస్థితి దేశవ్యాప్తంగా ఎదురయ్యే అవకాశముందని అంచనా వేశారు. ఒమిక్రాన్ సబ్ వేరియంట్ ఏఔ.1 వేరియంట్ సోకితే స్వల్ప లక్షణాలే కనిపిస్తుండొచ్చని, కానీ భవిష్యత్‌లో మరి కొన్ని వేరియంట్‌లు రావడానికి ఇది కారణం కావచ్చని అన్నారు. సాధారణ జలుబుతో పోల్చితే కొవిడ్ లక్షణాలు వేరుగా ఉంటాయని వివరించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (చఊఉక్ష) కూడా ఈ వేరియంట్‌పై ఆందోళన వ్యక్తం చేసింది. వేరియంట్ ఆఫ్ ఇంట్రెస్ట్ అంటే...ఓ వేరియంట్ ఇమ్యూనిటీ వలయాన్ని దాటుకుని మరీ వ్యాప్తి చెందడం. ఎప్పటికప్పుడు వైరల్ లక్షణాలనూ మార్చేస్తుంది వేరియంట్. అందుకు తగ్గట్టుగానే వైద్యంలోనూ మార్పులు చేయాల్సి వస్తుంది. వ్యాక్సిన్‌లు కొత్తగా తయారు చేసుకోవాల్సిందే. అయితే...ప్రజల ప్రాణాలకు ప్రమాదం లేనప్పటికీ ఎక్కువ మందికి సోకే లక్షణముంటుంది ఈ వేరియంట్‌కి. నిపుణులు చెప్పిన వివరాల ప్రకారం..ఈ వైరస్ స్ట్రెయిన్ చాలా సులభంగా రోగ నిరోధక శక్తిని ఛేదించుకోగలదు. అంతే కాదు. అంతే సులభంగా ఇతరులకు వ్యాప్తి చెందుతుంది. అంటే ఇన్‌ఫెక్షన్ రేటు ఎక్కువ. అలా అని..ఇదేదో ప్రమాద కరమైన జబ్బు అని భయపడాల్సిన పని లేదని, జాగ్రత్తలు పాటిస్తే సరిపోతుందని హెచ్చరించారు.

# ఆయోధ్యలో చురుకుగా ప్రతిష్టాపన ఏర్పాట్లు

## సోనియా,మన్మోహన్, ఖర్గేలకు ఆహ్వానాలు

అయోధ్య,డిసెంబర్21(మరో ఉదయం ):

రామ జన్మభూమి అయోధ్యలో రామాలయ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. జనవరి 22న రామయ్యకు ప్రాణప్రతిష్ఠ చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. రాజకీయ నాయకులతోపాటు వివిధ రంగాల ప్రముఖులకు రామ జన్మభూమి తీర్థక్షేత్ర ఆహ్వానం అందిస్తున్నది. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత అధిర్ రంజన్ చౌదురిని ఆహ్వానించినట్లు వీహెచ్‌పీ కార్యనిర్వాహక అధ్యక్షుడు అలోక్ కుమార్ చెప్పారు. వీరితోపాటు మాజీ ప్రధాని, జేడీఎస్ అధినేత దేవేగౌడను ఈ కార్యక్రమానికి రావాలంటూ ఆహ్వానం పలికామన్నారు. అదేవిధంగా త్వరలో మిగిలిన విపక్ష నేతలకు కూడా ఆహ్వానాలు అందుతాయని చెప్పారు. కాగా, ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు దూరంగా ఉండాలని నిర్ణయించినట్లు తెలుస్తున్నది.జనవరి 16 నుంచి 22 వరకు అయోధ్య రామాలయ ప్రారంభోత్సం వేడుకలు జరుగనున్నారు. జనవరి 22న రాములవారికి గర్భాలయంలో ప్రాణప్రతిష్ఠ చేయనున్నారు. అదేవిధంగా రాముని జీవిత విశేషాలను తెలియజేసేలా రూపుదిద్దిన 100 విగ్రహాలను ప్రతిష్ఠించనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. జనవరి 15 వరకు అన్ని పనులను పూర్తిచేయాలని రామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు లక్ష్యంగా పెట్టుకున్నది.

# కుసుమ జగదీశ్వర్ సోదరుడి మృతి

## అన్న మృతి చెందిన ఆరు నెల్లకే గుండెపోటు

ములుగు,డిసెంబర్21(మరో ఉదయం ):

ములుగు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దివంగత కుసుమ జగదీశ్వర్ సోదరుడు కుసుమ జయప్రకాశ్(50) గుండెపోటు తో మృతి చెందాడు. మల్లంపల్లి గ్రామానికి చెందిన ఆయన హైదరాబాద్‌లో నివాసముంటున్నాడు. బుధవారం సాయంత్రం గుండెపోటుకు గురికాగా కుటుంబ సభ్యులు దవాఖానకు తరలించి చికిత్స అందిస్తుండగా మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని స్వగ్రామమైన మల్లంపల్లికి తరలించి గురువారం అంత్యక్రియలు నిర్వహించారు. కాగా, ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ జూన్‌లో గుండెపోటుతో మృతి చెందాడు. ఆరు నెలలు గడువకముందే జగదీశ్వర్ ఏకైక తమ్ముడు జయప్రకాశ్ సైతం గుండెపోటుతో మృత్యువాతపడడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. దీంతో వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోదించారు.

# మోడీ ఆత్మవిమర్శకు ఇదే సమయం

## ఆర్థిక విధానాలను సమీక్షించుకోవాలి

## ప్రజలకు మేలు జరిగే నిర్ణయాలు రావాలి

## అంతా మేలు చేశామని అనుకుంటే

న్యూఢిల్లీ,డిసెంబర్21(మరో ఉదయం ):

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పడ్డ విపక్ష ఇండియా కూటమి విభేదాలను పక్కన పెట్టి ఒక్కటిగా ముందుకు సాగుతున్నాయి. పార్లమెంటులో జరుగుతున్న ప్రతిష్ఠంభనను మోడీ ప్రభుత్వం పెద్దగా పట్టించుకోవడం లేదు. సమస్య ఏదైనా చర్చించడం లేదు. ఈ క్రమంలో మోడీ విధానాలపై విపక్షలు సమరశంఖం పూరిస్తున్న వేళ మోడీ ద్వయం ఆత్మవిమర్శ చేసుకోవాలి.

మోడీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు ప్రజల నడ్డి విరిచేలా చేస్తున్నా ..ఇంతకాలం వాటిని సమీక్షించు కోవడం లేదు. ప్రజలకు బాధలు తీర్చే పార్టీ కావాలి తప్ప ..పార్టీ ఏదన్నది ముఖ్యం కాదని తెలంగా, కర్నాటక ఎన్నికలు రుజువు చేశాయి. అయినా కిందిస్థాయిలో ఏం జరుగుతందో బిజెపి పాలకులు తెలుసుకోలేక పోతున్నారు. తెలంగాణలో కూడా ఇలాంటి అహంకారంతోనే కెసిఆర్ అధికారం కోల్పో యారు. కేవలం రామమందిరం, కాశీ, మధురలను, కాశ్మీర్‌ను చూపి ఎంతోకాలం ఓట్లు కొల్లగొట్టలేమని

కూడా పాలకులు గుర్తించాలి. అవన్నీ పరిష్కరించదగ్గ సమస్యలే అయినా...ప్రజలకు భారంగఆ మారిన ఆర్థిక విధానాలపై తోణం సమీక్షించుకోవాల్సి ఉంది. లేకుంటే రేపటి ఎన్నికల్లో మోడీ గడ్డు పరిస్థితులను ఎదుర్కోవడం ఖాయం. ప్రజల జీవన స్థితిగతులను పట్టించు కోవడం లేదు.మోడీ విధానాలను ప్రజలు ఆమోగించారని అందుకే మూడు రాష్ట్రాల్లో భారీ మెజార్టీతో గెలిపించారని చెప్పుకోవడం ఆత్మవంచన తప్ప మరోటి కాదు. సంస్కరణలు ప్రజలు ఆమోదిస్తే కర్నాటక, తెలంగాణ ఓటముల గురించి కూడా చెప్పాలి. రాష్ట్రస్థాయిలో బలమైన నాయకులు లేక బలహీనంగా ఉన్నప్పటికీ గట్టి పోటీ ఇచ్చి సీట్ల సంఖ్యను పెంచుకున్న కాంగ్రెస్‌ను ప్రజలు ఆదరించారంటే కేవలం మోడీ పాలనపై ఉన్న వ్యతిరేకతతోనే అని బిజెపి నేతాగణం ఆలోచన చేయాలి. ఈ ఎన్నికలు నిస్సందేహంగా జాతీయ రాజకీయాలపై, మోదీ ప్రభుత్వ పరిపాలనపై ప్రభావం చూపుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు. కర్ణాటక, తెలంగాణల్లో వచ్చిన ఫలితాల ప్రభావం రేపటి పార్లమెంట్ ఎన్నికల్లో ఉంటుందనడంలో సందేహం లేదు. అలాగే పార్లమెంటులో సస్పెన్షన్ల పర్వంపై విపక్ష ఇండియా కూటమి ఆందోళన ప్రారంభించింది. నిజానికి సమస్యలు చర్చించ కుండా ఆందోళన చేస్తున్న వారిని సస్పెండ్ చేయడం దారుణం కాక మరోటి కాదు. ప్రధాని మోడీ ఛరిష్మా, పాలనా సంస్కరణలు బాగా ఉంటే ఎందుకు సమస్యలపై వెనకాడుతున్నారో చెప్పాలి. కేవలం కాంగ్రెస్‌ను, విపక్షాలను తిట్టిపోస్తూ రాజకీయం చేయడమే పాలన కాదు. పాలనలో కొత్త ఒరవడి సృష్టించాలి. ప్రజలకు మేలు జరిగేల సంస్కరణలు ఉండాలి. నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలి. ఆహర ధాన్యాల ధరలు తగ్గాలి. కానీ అలా జరగడం లేదు. బియ్యం ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. ఎక్కడ తప్పిదం జరిగిందో పరిశీలన చేయాలి. కేవలం కార్పోరేట్ శక్తులు బలపడుతున్న తీరు ప్రజలను కలచి వేస్తోంది. పేద,సామాన్య ప్రజలు ఎంతగా చితికి పోతున్నారో గమనించడం లేదు. జిఎస్టీ కారణంగా వస్తువుల ధరలు పెరిగితే ఎవరికి నష్టమో ఎందుకు ఆలోచన చేయడం లేదు. దేనిని వదలకుండా జిఎస్టీ పరిధిలోకి తీసుకుని వచ్చినంత మాత్రాన, ప్రభుత్వ ఆదాయం పెరిగినంత మాత్రాన ఆర్థిక సంస్కరణలు భేషుగ్గా ఉన్నాయంటే ఎవరిని వంచించడానికి అన్నది ఆలోచన చేయాలి. తాను పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్నచందంగా మోడీ ఉన్నారే తప్ప ఫలితాలను విశ్లేషించుకుని తప్పులను సరిదిద్దుకుంటామని ప్రకటించడంలేదు. ప్రజలకు గుజరాత్ మోడల్ అంటూ ప్రచారం చేసి, ప్రధాని పదవిని చేపట్టిన మోడీపై ప్రజలకు పరిస్థితులు ఇంత అధ్వాన్నంగా ఎందుకు ఉంటాయి. ప్రజల్లో నివురుగప్పిన అసంతృప్తిని గమనించి సర్దుకోకపోతే వాత తప్పదని ప్రజలు కొద్దిగా రుచి చూపారు. పేరుకు రాష్ట్ర ఎన్నికలే అయినా ప్రధాని మోదీ విపరీతంగా కష్ట పడాల్సి వచ్చింది. ప్రధాని తన వ్యక్తిగత ప్రతిష్ఠను పణంగా పెట్టి ప్రచారం చేశారు. అయినా తెలంగాణలో మోడీ ప్రయత్నాలు ఫలించలేదు. తాము అధికారంలో ఉన్న రాష్ట్రం చేజారిపోలేదనే సంతృప్తి మాత్రమే మిగిలింది తప్ప, ప్రజల్లో గూడుకట్టుకున్న అసంతృప్తి ని తొలగించలేకపోతున్నామని గమనించాలి. 2014లో మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత ధరలను, నేటి మార్కెట్ ధరలను ఎందుకు బేరీజు వేసుకో వడం లేదో ప్రధాని మోడీ ప్రజలకు సమాధానం చెప్పాలి. రూపాయి బలహీనత కూడా ఇందుకు కారణంగా చూడాలి. ఇంతకాలం కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉన్నా, గట్టిగా పోటీ పడలేకపోయినా ప్రజల ఆలోచనలు కాంగ్రెస్ వైపు మళ్లేలా చేసింది ప్రధాని మోడీ అని గుర్తించాలి. ఇకముందు కాంగ్రెస్ పార్టీ నుంచి గట్టి ఎదురవుతుందని భావించాలి. దానికి కాంగ్రెస్ గొప్పతనం కాకుండా మోడీ అనుసరిస్తున్న పిడివాద సంస్కరణల ఫలితమని గుర్తించాలి. కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తుంద నడానికి తాజా పార్లమెంట్ ఘటనలే ప్రత్యక్ష నిదర్శనం. విపక్ష పార్టీలు కూడా విభేదాలు పక్కన పెట్టి

ముందుకు నడుస్తున్నాయి. విమర్శలను హెచ్చరికగా తీసుకుని ముందుకు సాగితే తప్ప మనలేమని మిత్రద్వయం గుర్తించి ప్రజలకు మేలుచేసే సంస్కరణలను అమలు చేయాలి. అప్పుడే బిజెపి తన అస్తిత్వాన్ని నిలుపుకోగలదు.

# నేడు జాతీయ గణిత దినోత్సవం

## శ్రీనివాస రామానుజన్ జయంత్యుత్సవ కానుక

చెన్నై,డిసెంబర్21 (మరో ఉదయం ):

ప్రపంచ ప్రసిద్ధి గాంచిన గణిత మేధావుల్లో శ్రీనివాస రామానుజన్ ముందువరసలో ఉంటారు. ఆయన భారతీయుడు కావడం, అందునా మన దక్షిణాది వాడు కావడం మన అదృష్టం. ఆయన తరవాత అంతటి మేధావి మరొకరు రాలేదు. తన అపార ప్రతిభాపాటవాలతో గణిత శాస్త్రంలో అనేక కొత్త సిద్ధాంతాలను కనిపెట్టారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన గణిత మేధావుల్లో ఒకరిగా పేరు సంపాందించిన భారతీయుడు శ్రీనివాస రామానుజన్. రామానుజన్ స్వరాష్ట్రమైన తమిళనాడు, ఆ రాష్ట్ర వాసిగా ఆయన సాధించిన విజయాలకు గుర్తుగా ఆయన జన్మదినమైన డిసెంబర్ 22 ను రాష్ట్ర సాంకేతిక దినోత్సవంగా ప్రకటించింది. భారత ప్రభుత్వం 1962 వ సంవత్సరంలో ఆయన 75వ జన్మదినం నాడు, సంఖ్యా శాస్త్రంలో ఆయన చేసిన విశేష కృషిని కొనియాడుతూ స్మారక తపాలా బిళ్ళను విడుదల చేసింది. 2012లో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ రామానుజన్ పుట్టినరోజును జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించారు. 125వ జయంతి సందర్భంగా 2014ను భారత ప్రభుత్వం జాతీయ గణితశాస్త్ర సంవత్సరంగా ప్రకటించింది. రామాజనుజన్ తమిళనాడులో ఈరోడ్‌లోని ఓ నిరుపేద బ్రాహ్మణ కుటుంబానికి చెందిన కోమలమ్మాళ్, శ్రీనివాస అయ్యంగార్ దంపతులకు 1887 డిసెంబరు 22 న జన్మించారు. చిన్న వయసులోనే అసాధారణ ప్రతిభను ప్రదర్శించి ఆయిలర్ నియమాలు, త్రికోణమితికి చెందిన సమస్యలను సాధించారు.జీఎస్ కార్ రచించిన సినాప్సిస్ ఆఫ్ ప్యూర్ మ్యాథ్‌మెటిక్స్ అనే పుస్తకం శ్రీనివాస రామానుజన్ లోని ప్రతిభను బయటకు తీసుకొచ్చింది. ఆ పుస్తకంలో ఆల్‌జీబ్రా, అనలిటికల్ జామెట్రీ లాంటి విషయాలకు సంబంధించిన 6165 సిద్ధాంతాలను నిరూపించడానికి పెద్ద పెద్ద ప్రొఫెసర్‌లు సైతం నానా తంటాలు పడేవారు. అయితే వారు అర్థం చేసుకోలేకపోయిన సూత్రాలకు రామానుజన్ ఎలాంటి పుస్తకాల సహాయం లేకుండా అలవోకగా పరిష్కరించేవాడు. కుంభకోణంలోని ప్రభుత్వ కాలేజీలో చేరిన రామానుజన్ తన దృష్టి కేవలం గణితంపై కేంద్రీకరించడంతో ఎఫ్.ఎ. పరీక్షల్లో ఉత్తీర్ణుడు కాలేదు. ఆ తర్వాత మద్రాస్‌లోని వచ్చయ్యప్ప కళాశాలలో చేరి అక్కడ అధ్యాపకుడు ఎన్.రామానుజాచారి గణిత సమస్యలను కఠినంగా చెప్తుంటే, రామానుజన్ వాటిని సులభమైన రీతిలో తక్కువ సోపానాలతో సాధించే వాడు. రామానుజన్ ప్రతిభను గుర్తించిన ప్రొఫెసర్ సింగారవేలు మొదలియార్ ఆయనతో కలిసి మ్యాథమెటికల్ జర్నల్స్‌లో క్లిష్టమైన సమస్యలపై చర్చించి వాటిని సాధించేవారు. 1909లో జానకి అమ్మాళ్‌ను అనే మహిళను రామానుజన్ వివాహం చేసుకున్నారు. మ్యాజిక్ స్క్వేర్స్, కంటిన్యూడ్ ఫ్రాక్షన్స్, ప్రధాన సంఖ్యలు, పార్టిషన్ ఆఫ్ నంబర్స్, ఎలిప్టిక్ ఇంటిగ్రల్స్ లాంటి విషయాలపై పరిశోధనలు కొనసాగించారు. 1913లో మద్రాస్ వచ్చిన ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త డాక్టర్ వాకర్ ఈ పరిశోధనలు చూసి ఆశ్యర్యాన్ని వ్యక్తం చేశాడు. రామానుజన్ కనుగొన్న 120 పరిశోధన సిద్ధాంతాలను ఆయన కేంబ్రిడ్జి యూనివర్సిటీ ప్రొఫెసర్ గాడ్ ఫ్రెహెరాల్డ్ హార్టీకి పంపాడు. మహా మేధావులకు మాత్రమే సాధ్యమయ్యే పరిశోధన ఫలితాలను చూసిన హార్టీ రామానుజన్‌ను కేంబ్రిడ్జి యూనివర్శిటీకి ఆహ్వానించారు. 1914 మార్చిలో లండన్‌కు వెళ్లిన రామానుజన్ అక్కడ నిరంతరం గణితంపై పరిశోధనలు చేసి కొత్త సిద్ధాంతాలను కనిపెట్టారు. ఫెలో ఆఫ్ ద ట్రినిటీ కాలేజి గౌరవం పొందిన తొలి భారతీయుడిగానూ, ఫెలో ఆఫ్ ద రాయల్ సొసైటీ గౌరవం పొందిన రెండవ భారతీయుడిగానూ ఆయన చరిత్రకెక్కారు. బ్రిటన్ నుంచి 1919 మార్చిలో భారతదేశానికి తిరిగి వచ్చారు.మనదేశ గొప్పదనాన్ని ప్రపంచానికి చాటిన చెప్పిన రామానుజన్ అనారోగ్యంతో తన 33 వ ఏట కన్నుమూశారు. బ్రిటన్‌లో ఉన్నప్పుడు ఆరోగ్యం గురించి ఏమాత్రం లెక్కచేయకుండా గణిత పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వడంతో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. దీంతో ఆయన ఇండియాకు వచ్చిన ఏడాది తర్వాత అంటే 1920 ఏప్రిల్ 26న అస్తమించారు. జీవిత చరమాంకంలో రామానుజన్ రాసిన మ్యాజిక్ స్క్వేర్, ప్యూర్ మాథ్స్‌కు చెందిన నెంబర్ థియరీ, మాక్ తీటా ఫంక్షన్స్ చాలా ప్రసిద్ధి పొందాయి. వీటిని ఆధారంగా చేసుకుని కనుగొన్న స్ట్రింగ్ థియరీ, క్యాన్సర్‌పై పరిశోధనలు ఇప్పటికీ కొనసాగుతున్నా యని 1986-87 రామానుజన్ శతజయంత్యుత్సవాల్లో గణిత శాస్త్రవేత్తలు ప్రకటించారు. గణితశాస్త్రంలో రామానుజన్ సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయన పుట్టినరోజును జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించింది. తీవ్రమైన అనారోగ్యంతో ఉన్నప్పుడు కూడా హార్డీకి 1729 సంఖ్య ప్రత్యేకతను తెలిపి ఆయన్ని ఆశ్చర్యపరిచారు. ఈ నెంబరు చూడటానికి డల్‌గా కనిపిస్తోంది ఇది దుశ్శకునమేమీ కాదుగదా అని అన్నాను. దానికి బదులుగా రామానుజన్ ఇలా అన్నాడు ఇది చాలా ఆసక్తికరమైన సంఖ్య. రెండు సంఖ్యల ఘనాల మొత్తాన్ని రెండు వేరువేరు విధాలుగా చెప్పగలిగే సంఖ్యల్లో ఇది అన్నిటికంటే చిన్నది అని దాన్ని విశదీకరించారు.

# సెయింట్ మైఖేల్స్ స్కూల్ లోఘనంగా అన్యువల్ ఫెస్ట్

## వైవిధ్యాన్ని జరుపుకోవడానికి సెయింట్ మైఖేల్స్ స్కూల్ మెలాంజ్ ఈవెంట్ను నిర్వహిస్తుంది

కూకట్పల్లి మరో ఉదయం న్యూస్:

సెయింట్ మైఖేల్స్ స్కూల్ డిసెంబర్ 20, 21 తేదీలలో చాలా అద్భుతంగా కనబరిచారు. వారు మెలాంగే : ఎ జర్నీ త్రూ ది కల్చరల్ టేప్స్ట్రీ ఆఫ్ ఇండియా అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం భారతదేశంలోని వివిధ సంస్కృతులను ఎలా జరుపుకుంటారు,అవి ఎంత అందంగా ఉన్నాయో చూపించడం గురించి వింగ్ కమాండర్ ప్రకాష్ సూర్యవంశీ రెండవ రోజు కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. భారతదేశంలోని వివిధ ప్రాంతాల నుండి చాలా విషయాలను వీక్షించడం వల్ల ఈ కార్యక్రమంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఆశ్చర్యపోయారు. వారు మహారాష్ట్ర,పంజాబ్,ఆంధ్రప్రదేశ్, తెలంగాణ,గుజరాత్, రాజస్థాన్, గోవా,కాశ్మీర్, బెంగాల్ వంటి రాష్ట్రాల సాంప్రదాయ సంగీతాన్ని ఆలపించడం జరిగింది. అది విన్నవారు భారతదేశపు వివిధ రాష్ట్రాల సంస్కృతి ఇంత గొప్పగా ఉందన్న విషయాన్ని తెలుసుకున్నారు. సెయింట్ మైఖేల్స్ విద్యార్థులు నృత్యాలు, నాటకాలు కవిత్వ పఠనాలు వంటి ప్రత్యేక ప్రదర్శనలు కూడా చేశారు. ఈ ప్రదర్శనలు చాలా సంవత్సరాలుగా భారతదేశ సంస్కృతి ఎలా మారిందో,దాని ప్రజలు ఎంత గర్వంగా, ఉద్వేగభరితంగా ఉన్నారో చూపించాయి. ఈ కార్యక్రమం భారతదేశంలోని విభిన్న సంప్రదాయాలు, కళలకు పెద్ద వేడుక. ఇది దేశం యొక్క అందమైన వైవిధ్యాన్ని చూడటానికి, అభినందించడానికి ప్రతి ఒక్కరికీ సహాయపడింది. ప్రతి ఒక్కరూ భారతదేశ సుసంపన్నమైన సాంస్కృతిక వారసత్వం గురించి తెలుసుకుని ఆస్వాదించగల మెలాంజ్ వంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా సెయింట్ మైఖేల్స్ స్కూల్ ఒకే వేదికపై భారతదేశపు వివిధ రాష్ట్రాల సంస్కృతి యొక్క గొప్పతనాన్ని కనులకు కట్టినట్టుగా చూపించడం జరిగిందని ఆ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరు ఆశ్చర్యానికి గురి అయ్యారని చెప్పగానే చెప్పవచ్చు.



THURS - M U_SAT - M U.qxd 22-12-2023 09:37 AM Page 4






# దళపతి 68 చిత్ర టైటిల్ ఖరారు కాలేదు

## చిత్ర నిర్మాత అర్చన కల్పతి స్పష్టీకరణ

విజయ్ హీరోగా వెంకట ప్రభు దర్శకత్వంలో 'దళపతి 68' చిత్రం రూపొందుతున్న సంగతి తెలిసిందే! మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రభుదేవా, లైలా, స్నేహ ప్రధాన పాత్రధారులు. ఈ చిత్రం టైటిల్ విషయంలో కొద్ది రోజులుగా వస్తున్న వార్తలపై చిత్ర నిర్మాత అర్చన కల్పతి స్పందించారు. దళపతి 68'కు సంబంధించిన కొన్ని అప్‌డేట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వాటిల్లో నిజం లేదు. మీరంతా మా సినిమాపై చూపిస్తోన్న అభిమానానికి థ్యాంక్స్. వెంకట ప్రభు ఓ కొత్త కాన్సెప్ట్‌తో వస్తున్నారు. 'బాస్', 'పజిల్' అనే టైటిల్స్ ఈ సినిమాకు సంబంధించినవి కావు. మా సినిమా టైటిల్‌ను త్వరలో ప్రకటిస్తాం. అప్పటి వరకూ వెయిట్ చేయండి' అని ట్వీట్ చేశారు ఏజీఎస్ ఎంటర్‌టైనమెంట్ అధినేత అర్చన కల్పతి. స్టైలిష్ యాక్షన్ థ్రిల్లర్‌గా రానున్న ఈ చిత్రంలో విజయ్ డ్యూయల్ రోల్ చేయనున్నారు. హై టెక్నికల్ వాల్యూస్‌తో ఈ చిత్రం తెరకెక్కనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం విదేశాల్లో షూటింగ్ జరుగుతోంది. ఇక ఇందులో విజయ్ వింటేజ్ లుక్‌లో కనిపించనున్నట్లు సమాచారం. ఆ కాలంలో తను ఎలా ఉండేవాడో అచ్చంగా అలాగే కనిపించడానికి 'డీ ఏజ్‌నింగ్ టెక్నాలజీ' వాడుతున్నారని కోలీవుడ్ మీడియా చెబుతోంది.



# నేడు ప్రభాస్ సలార్ విడుదల


# డంకీ, సలార్‌ల మధ్య థియేటర్ల గొడవ




చాలాకాలంగా ఎదురు చూస్తున్న సలార్ నేడు విడుదల కాబోతోంది. అయితే ఉత్తరాదిలో డంకీ కారణంగా సలార్‌కు తక్కువ థియేటర్లు దక్కాయి. దీనిపై నిర్మాతలు మండిపడుతున్నారు. నేషనల్ మల్టీప్లెక్స్ చైన్స్ పీవీఆర్, ఐనాక్స్‌కు ప్రభాస్ నటించిన 'సలార్' టీమ్ నుంచి భారీ షాక్ తగిలింది. ఉత్తరాదిలో షారుక్‌ఖాన్ నటించిన 'డంకీ' చిత్రానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడంతో దక్షిణాది విషయంలో ఝలక్ ఇచ్చారు. నార్త్‌లో 'సలార్'కు అన్యాయం చేయాలని చూస్తే సౌత్ ఇండియాలో సినిమాను ఇచ్చేది లేదని ప్రభాస్ దర్శక నిర్మాతలతో పాటు డిస్ట్రిబ్యూటర్లు కొట్టినట్లు చెప్పడంతో పీవీఆర్, ఐనాక్స్ యాజమాన్యానికి గట్టి షాక్ తగిలింది, అసలు విషయంలోకి వెళ్తే..ప్రభాస్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వహించిన 'సలార్' చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. షారుక్‌ఖాన్ నటించిన డంకీ దాని కంటే ఒక్క రోజు ముందు గురువారం విడుదలైంది. నార్త్ ఇండియాలో ఆ సినిమాకు పీవీఆర్, ఐనాక్స్ మల్టీప్లెక్స్ సంస్థలు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయి. అధిక సంఖ్యలో థియేటర్లు ఏర్పాటు చేశాయి. ప్రభాస్ కంటే షారుక్‌ఖాన్ కు ఎక్కువ స్క్రీన్స్ ఇవ్వడానికి ప్లాన్ చేశారు. దాంతో ప్రభాస్ నిర్మాతలు వాళ్లకు షాక్ ఇచ్చేలా ఓ నిర్ణయం తీసుకున్నారు. ఏపీ, తెలంగాణల్లో 'సలార్' బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. అయితే... బుక్ మై షో, పేటీఎం వంటి టికెట్ బుకింగ్ యాప్స్ ఓపెన్ చేసి చూస్తే! పీవీఆర్, ఐనాక్స్ మల్టీప్లెక్స్‌లో బుకింగ్ ఓపెన్ కాలేదు. ఎందుకంటే... ఉత్తరాది రాష్ట్రాల్లో తమ సినిమాకు తక్కువ ఇస్తామని చెప్పినందుకు, దక్షిణాది రాష్ట్రాల్లో కూడా వాళ్ళకు సినిమా ఇవ్వడం మానేశారు. పీవీఆర్, ఐనాక్స్ యాజమాన్యానికి వాళ్ళ స్క్రీన్స్ లో సినిమా విడుదల చేయమని చెప్పేశారు. ఉత్తరాదిలో ప్రభాస్ కంటే షారుఖ్ ఖాన్, దర్శకుడు రాజ్ కుమార్ హిరాణీకి అభిమానులు ఎక్కువ. నార్త్ ఇండియాలో వాళ్ళ ఫ్యాన్ ఫాలోయింగ్ చూసి అక్కడ ప్రయారిటీ ఇవ్వాలని భావించిన పీవీఆర్, ఐనాక్స్ యాజమాన్యం సౌత్ ఇండియాలో పెద్ద మార్కెట్ మిస్ చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. సలార్‌లో మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ ఉన్నారు. కేరళలో 'బాహుబలి 2' రికార్డులను ఈ సినిమా బ్రేక్ చేసే అవకాశాలున్నాయని ట్రేడ్ పండితులు చెబుతున్నారు. 'కెజియఫ్'తో ఇండియాలో స్టార్ దర్శకుడిగా ప్రశాంత్ నీల్ గుర్తింపు తెచ్చుకున్నారు. కన్నడలో ఆయన నంబర్ వన్ దర్శకుడు. తెలుగులో ప్రభాస్ మార్కెట్ గురించి ప్రత్యేకించి చెప్పక్కర్లేదు.. దక్షిణాదిలో 'సలార్'కు పోటీ లేదు. ఆ సినిమా ఏ థియేటర్లలో ఉంటే ఆ థియేటర్లకు ప్రేక్షకులు వెళ్తారు. దీంతో పీవీఆర్, ఐనాక్స్, మిరాజ్ మల్టీప్లెక్స్ చైన్‌కు లాసు తప్పదు. ఇదంతా తెలుసుకున్న నెటిజన్లు, అభిమానులు డంకీ చిత్రం గురించి ట్రోలింగ్ మొదలుపెట్టారు. అక్కడ షార్క్ అయితే... ఇక్కడ ప్రభాస్ అంటూ కామెంట్లు పెడుతున్నారు.

## యాత్ర-2కు శ్రీకారం జగన్ పాదయాత్ర లక్ష్యంగా చిత్రీకరణ

తెలుగు సినిమా పరిశ్రమలో గత కొంత కాలంగా వరుస బయోపిక్స్ వస్తున్నాయి. పలువురు సినీ తారలతో పాటు క్రీడా, రాజకీయ ప్రముఖుల జీవిత కథల ఆధారంగా చిత్రాలు తెరకెక్కుతున్నాయి. వీటిలో చాలా బయోపిక్స్ మంచి విజయాలను అందుకున్నాయి. అలాంటి వాటిలో 'యాత్ర'దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కింది. మహి వి రాఘవ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా 2019 ఎలక్షన్స్ ముందు విడుదల అయ్యింది. ఈ మూవీ మంచి విజయాన్ని అందుకోవడంతో పాటు వైఎస్ జగన్ కు బాగా కలిసి వచ్చింది. యాత్ర' మంచి సక్సెస్ అందుకోవడంతో వైఎస్సార్ తనయుడు, ఆంధ్రప్రదేశ్ తాజా ముఖ్యమంత్రి జీవిత కథ ఆధారంగా సీక్వెల్ తెరకెక్కిస్తున్నారు డైరెక్టర్ మహి వీ రాఘవ్. 'యాత్ర 2' పేరుతో ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. ఈ చిత్రంలో కోలీవుడ్ హీరో జీవా జగన్ పాత్రలో కనిపించబోతున్నారు. ఇప్పటికే విడుదలైన 'యాత్ర 2' టైటిల్, మోషన్ పోస్టర్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. వైఎస్ అభిమానులతో పాటు సినీ అభిమానుల నుంచి మంచి ఆదరణ లభించింది. గురువారం ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి బర్త్ డే కావడంతో 'యాత్ర 2'కు సంబంధించి మేకర్స్ కీలక అప్ డేట్ ఇచ్చారు. ఈ మూవీకి సంబంధించిన పోస్టర్ ను విడుదల చేశారు. తాజాగా విడుదలైన పోస్టర్‌లో వైఎస్సార్‌గా మమ్ముట్టి కనిపించగా.. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిగా జీవా దర్శనమిచ్చాడు. ఈ పోస్టర్‌ను చూసి వైఎస్ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఇక 'యాత్ర 2' సినిమా వైఎస్ రాజశేఖరరెడ్డి చనిపోయిన తర్వాత నుంచి మొదలవుతున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రను మెయిన్ గా చూపించబోతున్నట్లు సమాచారం. పాదయాత్రతో మొదలై, ముఖ్యమంత్రి అయ్యే వరకు ఈ సినిమా కథ కొనసాగనుందట. అంతేకాదు, జగన్ పాలనలో ప్రజలు ఎలా ఉన్నారు అనేది కూడా టచ్ చేయబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది. అదే సమయంలో జగన్ మీద ప్రతిపక్షాల కుట్రలను కూడా ఈ చిత్రంలో హైలెట్ చేయబోతున్నారట. యాత్ర 2' చిత్రాన్ని త్రి ఆటమ్ లీవ్స్, వీ సెల్యూలాయిడ్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు. 'యాత్ర' సినిమా ఫిబ్రవరి 8, 2019లో విడుదలకాగా, 'యాత్ర 2' ని కూడా అదే రోజు అంటే ఫిబ్రవరి 8, 2024న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు.



# సంక్రాంతికి కుమ్మేద్దాం

# ఈగిల్‌గా వస్తోన్న రవితేజ

మాస్ మహారాజా రవితేజ యూనిక్ యాక్షన్ థ్రిల్లర్ 'ఈగల్' సంక్రాంతి కానుకగా జనవరి 13న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సినిమా టీజర్, ఫస్ట్ సింగిల్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ రెండూ రవితేజను మునుపెన్నడూ లేని మాస్, యాక్షన్- ప్యాక్డ్ అవతార్‌లో చూపించాయి. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించిన ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో లాంచ్ చేశారు. యాక్షన్, డ్రామా, లవ్, ఎమోషన్‌తో ట్రైలర్ ప్యాక్డ్‌గా వుంది.

ఇంతకుముందు విజయవంతమైన కార్తికేయ 2 చిత్రానికి రాసిన మణిబాబు కరణం పవర్‌ఫుల్ డైలాగ్‌లు రాశారు. కార్తీక్ ఘట్టమనేని లార్జర్ దెన్ లైఫ్ కథతో రవితేజను చాలా అద్భుతంగా చూపించారు. టేకింగ్ టాప్ క్లాస్. కార్తీక్ ఈ సినిమా ఎడిటర్, మణిబాబు కరణంతో కలిసి స్క్రీన్ ప్లే రాశారు. రవితేజ రెండు విభిన్నమైన గెటప్‌లలో వైవిధ్యం చూపించారు. అతను క్లీన్ షేవ్ లుక్‌లో లవర్‌బాయ్‌గా కనిపిస్తుండగా, గడ్డం, పొడవాటి జుట్టుతో వైల్డ్, రగ్గడ్‌గా కనిపించారు. ఈ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో మాస్ మహారాజా రవితేజ మాట్లాడుతూ 'ఈ సినిమాతో కార్తిక్ రూపంలో మరో మంచి దర్శకుడు రాబోతున్నాడు. సినిమా చాలా బావుంటుంది. తనకి మంచి పేరు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా. హీరోయిన్స్ కావ్య, అనుపమ చక్కగా నటించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నా హోమ్ ప్రొడక్షన్ లాంటింది. నిర్మాత టిజి విశ్వ ప్రసాద్‌తో మరొక చిత్రం ప్రారంభించబోతున్నాము. దీనితో కలసి హ్యాట్రిక్ హిట్ అయిపోవాలని కోరుకుంటున్నాను.. 'ఈగల్' సినిమాతో జనవరి 13న కుమ్మేద్దాంఅని అన్నారు. ఈ సంక్రాంతికి 'ఈగల్'తో నెక్స్ బ్లాక్‌బస్టర్‌కి సిద్ధమవుతున్నామని తెలిపారు. దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని మాట్లాడుతూ ఈగల్ సినిమా పండక్కి గొప్ప థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే చిత్రమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనుపమ పరమేశ్వరన్, కావ్య థాపర్, నవదీప్, శ్రీనివాస్ అవసరాల తదితరులు పాల్గొన్నారు.



# విదేశాలకు వెళ్లాలన్న యువకుల కథే ..డంకీ



రెండు వరస హిట్స్ ఇచ్చిన షారుఖ్ ఖాన్ ఇప్పుడు మూడో సినిమా 'డంకీ'తో మళ్ళీ ప్రేక్షకుల ముందుకు వచ్చారు. దీనికి రాజ్ కుమార్ హిరాణి దర్శకుడు, అతను ఇంతకు ముందు 'మున్నాభాయ్', 'లగే రహే మున్నాభాయ్', '3 ఇడియట్స్', 'పీకే', 'సంజు' లాంటి చాలా గొప్ప గొప్ప సినిమాలు చేశారు. ఇప్పుడు ఈ 'డంకీ' సినిమా కి దర్శకత్వం చేశారు. పంజాబ్ లోని ఒక ఊరులో నలుగురు స్నేహితులు ఇంగ్లాండ్ వెళ్లాలని కలలు కంటారు. మను (తాప్సి), సుఖీ సింగ్ (విక్కీ కౌశల్), బగ్గు (విక్రమ్ కొచ్చర్), బల్లి (అనిల్ గ్రోవర్) నలుగురూ ఇంగ్లాండ్ వెళ్లాలని అనుకుంటారు, కానీ వాళ్ళ దగ్గర వీసాలు లేవు, టికెట్స్ కొనడానికి డబ్బులు కూడా లేవు ఇంగ్లీష్ రాదు. ఆ సమయంలో హార్డీ సింగ్ (షారుఖ్ ఖాన్) అనే ఒక సైనికుడు తన ప్రాణాలు కాపాడిన వ్యక్తిని వెతుకుతూ ఆ గ్రామం వస్తాడు, ఆ వ్యక్తి మనుకి అన్న అని తెలుసుకొని, ఇక ఈ నలుగురినీ ఇంగ్లాండ్ పంపించే బాధ్యత తన మీద వేసుకుంటాడు. అదే ఊరులో ఇంగ్లీష్ నేర్పే వ్యక్తి బొమ్మన్ ఇరానీ దగ్గర అందరూ క్లాసుకు వెళతారు. కానీ వీళ్ళకి సరిగా ఇంగ్లీష్ రాకపోవటంతో ఇంగ్లాండ్ కి వెళ్ళడానికి వీసాలు రావు. అప్పుడు హార్డీ సింగ్ ఏమి చేసాడు, ఎలా వీళ్ళని ఇంగ్లాండ్ తీసుకెళ్లాడు, అక్కడ వీళ్ళకి ఎటువంటి సంఘటనలు ఎదురయ్యాయి, చివరికి అందరూ మళ్ళీ ఎటువంటి నిర్ణయం తీసుకున్నారన్నదే 'డంకి' సినిమా కథ. దర్శకుడు రాజ్ కుమార్ హిరాణి తనదైన శైలిలో వినోదాత్మకం తో కూడిన భావోద్వేగాలు బాగా చూపిస్తారు. బాలీవుడ్ లో దర్శకుడిగా అతను చేసినవి ఈ 'డంకి'తో కేవలం ఆరు సినిమాలే అయినా వాటి తాలూకా ప్రభావం చాలా పెద్దగా ఉంటుంది. ఇప్పుడు ఈ 'డంకి' లో 95 దశకంలో పంజాబ్ కి చెందిన ఒక వూరు నుండి నలుగురు కుర్రాళ్ళు డబ్బు సంపాదించి, తమ జీవితాలు బాగుపడాలని అందుకోసం లండన్ వెళ్లాలని కలలు కంటారు. కానీ దానికి వీసా కావాలి, ఇంగ్లీష్ తెలియాలి, కొన్ని పరీక్షలు రాయాలి ఇలా చాలా దాటుకుంటూ వెళ్ళాలి. కానీ ఇంగ్లీష్ రాని, డబ్బులు లేని ఈ నలుగురు దొంగదారిని లండన్ వెళ్ళడానికి నిశ్చయం చేసుకుంటారు. దానికి ఒక మాజీ సైనికుడు హార్డీ సింగ్ సహాయం చేస్తాడు. అయితే ఇక్కడ ఆ నలుగురూ వీసా కోసం పడే బాధలు, కష్టాలు అన్నీ వినోదాత్మకంగా చూపించారు దర్శకుడు రాజ్ కుమార్. ఇందులో ఎన్నో భావోద్వేగాలు కూడా ఉంటాయి. ఇక తీరా వెళ్ళాక అక్కడ ఏమైనా వాళ్ళ బతుకులు, జీవితం బాగుపడిందా అంటే అదీ లేదు, అదీ కాకుండా, సొంత దేశం, సొంత వూరు, సొంత గడ్డ వదులుకొని ఎంత దూరం పోయినా వాళ్ళ మనసులు ఎప్పుడూ ఇక్కడే ఉంటాయి. మాతృ దేశం, దేశభక్తి ఇవన్నీ అంతర్లీనంగా తనదైన శైలిలో చూపించిన రాజ్ కుమార్ ఈ 'డంకి' సినిమా ద్వారా ఇప్పుడు విదేశాలకి ఇబ్బడిముబ్బడిగా ఎగబడుతున్న యువతకి ఒక సందేశంలా ఈ సినిమా ఉపయోగపడుతుంది. ఎంతో వినోదాత్మకంగా, భావోద్వేగాలతో సన్నివేశాలు ఉంటాయి. రెండో సగంలోనే కొంచెం సాగదీత ఉంటుంది, కానీ అక్కడక్కడా మళ్ళీ భావోద్వేగ సన్నివేశాలతో, దేశభక్తిని మిళితం చేస్తూ చూపించారు. 'డంకి' సినిమా దేశభక్తిని చాటిచెపుతోంది, అలాగే మాతృదేశంలో తనవారందిరితో జీవిచటంలో వున్న సంతోషం, విదేశాలకు కేవలం డబ్బుకోసం వెళ్లడంలో వున్న ఆనందంతో పోలిస్తే అక్కడ ఏమీ ఉండదు అని పరోక్షంగా ఈ సినిమాతో చెప్పారు దర్శకుడు రాజ్ కుమార్.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR,Printed at M/S Kakatiya Printers,H.No.24-91/72,73,74 IDA,Uppal,Uppal Mandal,Medchal-Malkajgiri District, Telangana, Published at, H.No. 1-5-631/276,Ambedkar Colony, Old Alwal Village, Alwal Mandal, Medchal-Malkajgiri District,Telangana., Cell : 91548 42842, Editor: GILAKARA SRIDHAR RNI No. TELTEL/2016/71618., Email : maroudayam20@gmail.com